# పార్థివదేహానికి నివాళులర్పించిన సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణం కమలానగర్ వాస్తవ్యులు నూకల వెంకట రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది . వారి మరణానికి చింతిస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, సంతాపం తెలియజేసిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణరెడ్డి, బీజేపీ నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, అంబటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




# అక్రమంగా ఇసుక తరలింపు

## -నాలుగు ట్రాక్టర్లు ఒక జేసీబీ పట్టివేత
## -మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



జులై 18//మనప్రజాప్రతినిధి:మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా నిర్జింత వాగు నుండి ఇసుక తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మద్దూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నిర్జింత గ్రామ శివారులో నాలుగు ట్రాక్టర్లను ఒక జెసిబి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.కావలి నరసింహులు కనకప్ప, డ్రైవర్, నిర్జింత గ్రామం.కావాలి అంజిలప్ప, బాలప్ప.డ్రైవర్, నిడ్జింత గ్రామం.. బాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, డ్రైవర్ , నిడ్చింత గ్రామం.కావలి శ్రీనివాస్ చిన్నయ్య, డ్రైవర్, నిర్జింత గ్రామం.కొట్టం మాధవరెడ్డి, ఆశిరెడ్డి, నిడ్చింత గ్రామం, జేసీబీ డ్రైవర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు.

# పోలీస్ స్టేషన్ ఆవరణలో వ్యక్తిపై హత్యాయత్నం







మనప్రజాప్రతినిధి//చేర్యాల జనగామ: జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన నాయిని ప్రతాపరెడ్డి అతని అనుచరులు కలిసి ఆలేటి రామ్ రెడ్డి పై దాడికి దిగారు. భూ తగాదాల కారణంగా పక్కా ప్లాన్ తో నాయిని ప్రతాపరెడ్డి వారి అనుచరులతో కలిసి మొదటగా వైన్స్ పక్కన పర్మిట్ రూంలో ఆలేటి రామ్ రెడ్డి పై కర్రలతో దాడికి దిగారు . దీంతో ఆలేటి రామ్ రెడ్డి చేయి విరిగింది. ప్రాణ భయంతో రామ్ రెడ్డి పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్కు పరుగులు తీశాడు ,అయినా వదలకుండా పక్కా ప్లాన్ ప్రకారం నాయిని ప్రతాపరెడ్డి అతని సొంత కారు తో పోలీస్ స్టేషన్ లోనే సినిమాను తలపించే విధంగా ఆలేటి రాంరెడ్డి నీ డి కొట్టాడు పలుమార్లు కారు తోటి ఢీకొట్టడంతో రామ్ రెడ్డి అక్కడిక్కడే స్పృహ కోల్పోయి పడిపోయాడు. పక్కన డ్యూటీలో ఉన్న పోలీసులు అని చూడకుండా వారిని సైతం ఢీకొట్టి ప్రయత్నం చేయడంతో కొందరు పోలీసులు తప్పించుకున్నారు . పోలీస్ స్టేషన్ అని చూడకుండా కూడా ఇంత దారుణానికి. ఒడిగట్టడంతో భూతగాదాల వల్ల పాత కక్షలే కారణం అంటున్న పోలీసులు.

# అబ్కారి సీఐ నికలిసిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణ కేంద్రంలోని ఆబ్కారీ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన నర్సింలు ని తన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసిన కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ చేర్యాల అబ్కారీ స్టేషన్ పరిదిలోనీ గ్రామాలలో కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సిఐ ద్రుష్టి కి తీసుకురావడం జరిగిందన్నారు,వాటికి సిఐ,సానుకూలంగా స్పందించి ఆ సమస్యలు పరిష్కారం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది, సిఐ,ని కలిసిన వారిలో చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు అనగొని నర్సింలు ఆకుల కనకయ్య మద్దూరుమండల అధ్యక్షులు పొతుగంటి లింగం దుల్మిట్ట సొసైటీ అధ్యక్షులు తాళ్ళపల్లి కనకయ్య దుల్మిట్ట మండల నాయకులు నాచగొని శ్రీనివాస్ జాలపల్లి సొసైటీ అధ్యక్షులు బందారం కనకాంబరం చేర్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గుడాల గణేష్ పచ్చిమడ్ల రాములు చేర్యాల పట్టణ నాయకులు నేరెళ్ల నరేష్, బొంగోనీ భాస్కర్, గుడాల రాజయ్య, బుడిగె శ్రీనివాస్, పచ్చిమడ్ల క్రిష్ణమూర్తి, బూడిద చెందు, సోషల్ మీడియా కన్వీనర్ ఏలికట్టే రాము తదితరులు పాల్గొన్నారు

# రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మిస్సింగ్

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: నా పేరు ఎండి ఫర్ జాన భర్త పేరు అబ్దుల్ రహ్మాన్ మా నివాసం వచ్చేసి సిద్దిపేట జిల్లా సిద్దిపేట పట్టణంలో కెసిఆర్ నగర్ కాలనీలో మేము నివసిస్తున్నాము మా ఇంటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్:1455//2024 తప్పిపోవడం జరిగింది మా ఇంటి హౌస్ నెంబర్ 10 -8/12ఏ- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇన్వెస్టిగేషన్ చేసి మాకు ఎఫ్ఐఆర్ కాపీ ఇస్తా అన్నారు. దయచేసి మా ఇంటికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఎవరికైనా కనబడితే మాకు చెప్పగలరు మా ఫోన్ నెంబర్:8978164850.